అవిశేషాలు

సూటుకేస్‌లో బట్టలు సర్దుకుంటున్న జ్యేష్ఠపుత్రుడి దగ్గరకుక పీగ్లనులో వచ్చింది తల్లి అహల్య. అన్నీ సర్దుకోవడం ముగించిన గోపాలరావు తల్లిని చూస్తూనే విన్న చిరునవ్వు పెదాల మీదకి తెచ్చుకొని "నాన్నకి అరవై రెండేళ్ళు వొచ్చాయి. ఒక్క క్షణమైనా ఆపారోహిత్యా లెందుకమ్మా మెయింటాయి. తమంతటి సంపాదిస్తున్నప్పుడా యాయి వారాలెందుకు? పగ అందరి దగ్గరా తలవెనక రెండు నెలలు వుంటే రోజులు గడుపుకు పోతాయా"? అన్నాడు సూట్‌కేస్ మీద సారి వ్యయపెట్టిస్తూ.

"ఏమా వాయనా: మీ నాన్న గారికి చెప్పి చూస్తాను" అంటూ గ్లాసు తీసుకుని వెళ్ళి పోయింది.

శేషావధాన్లకు పదరత్నాలు అన్నట్టు తొమ్మిది మంది సంతానం. ఆరుగురు ఎంగ పిల్లలు. ముగ్గురు ఆడపిల్లలు. ఈ తొమ్మిదుగురిని పారోహిత్యాలు, యాయవారాలు చేసే చెమటరాదు, రక్తాల ఒడ్చి చిల్లిగవ్వ లప్పు చేయకుండా మనిల్లాల్ని ఆడ పిల్లల్ని అందర్నీ బి. ఏ.లు, బి. కాం.లు బి. యస్. సి లు పాస్ చేయించాడు. ఆయన అదృష్టం కొద్దీ పిల్లలకి ఉద్యోగాలు కూడా సంపాదించి పెట్టడంతో అంతా ఆయనకి ప్రస్మారం సల్పారు. సంతానం కలగడం, ఆ పిల్లలంతా లబ్ధప్రతిష్ఠులవడం చాలా గొప్ప విషయం అని ప్రశంసిస్తారు. ఇన్నిన్నిటిలో మూడవ కొడుకు దేశాలు వదలడం అన్నదొక్కటే ఆయన కి తప్పలేదు.

"ఈ వెంకటేశ్వర్లు అమ్మలానికి పెట్టి రిజిస్ట్రేషను రోజుకు కొరియర్లు. వస్తాను" అంటూ సెలవు తీసుకున్నాడు కొడుకులు. ఆసలందరూ ఒక్కసారి వచ్చేంట్లోకి రావడం అనేది రెండు నూరేళ్ళుగా జరగని పని. కాని తండ్రికి వంట్లో బాగోక్కగా బాగా లేదన్న ఉత్తరాలందుకుని వచ్చారంతా. తండ్రికి కాస్త సుఖపుగానే వుండటంతో ఎవరికుకి వాళ్ళు వెళ్ళిపోతూ" తప్పకుండా తమ ఇళ్లకి వచ్చి ఉండమని హెచ్చరించారు. కొడుకుల ఆహ్వానాక్తి మురిసి పోయాడు శేషావధాన్లు. వెంటనే ఇల్లు బేరం పెట్టాడు. అయిల్లు చిన్నదే అయినా చుట్టూ విశాలమైన ఖాళీ స్థలంవుంది. పెరట్లోనుయ్య వుంది. వాళ్ళీ పిల్లీ పట్టుకుని వేయించుకున్న కరెంటూ వుంది. పైగా ఆ ఇల్లు కలిసి వస్తుందన్న విశ్వాసమూవుంది కనుక అవధాన్లు అమ్మతా సనంగానే కొనడానికి చాలామంది ముందుకు వచ్చారు. బేరం కుదుర్చుకుని కొడుకులకి ఉత్తరాలు రాశాడు. అవి అందుకోగానే వెంటనే బయలువేరి వచ్చారు అంతా. వచ్చిన డబ్బు అందరికీ పంచి పెట్టి సంతుష్టి పడ్డాడు శేషావధాన్లు. " వస్తాం. నాన్నా: ఇక్కడ మీపన్లే మన్నా వుంటే చూసుకుని రండి" అంటూ పెద్ద కొడుకు గోపాలరావు, అదే పారం వల్లించి రెండో కొడుకు సీతాపతి, మూడో కొడుకు వెంకటేశ్వర్లు. అంతా డబ్బు పుచ్చుకొని, శలవు తీసుకున్నారు.

"ఏమండీ రేపు ఉదయం బయలు దేరి వెడదామా గోపాలం దగ్గరికి!" అంది ఉల్లాసంగా అహ్యా.

"వెడదాం ఇక్కడ మనం చేసే రాచ కార్యాలు మాత్రం ఏమున్నాయి?" బట్టలు నాలుగూ సర్ది పెట్టు" అన్నాడు శేషావధాన్లు.

ఇల్లెలాగా అమ్మి వేశాక ఇప్పుడు వుండటానికి గూడేది! ఎవరి వంటనో ఒకరి వంటన పడివుండక తప్పదుకదా! నెల్లూరు బస్‌ఎక్కుతూ తనువదిలి పెట్టి వెడుతున్న వూరును చూసి ఒక దీర్ఘ నిశ్వాసం విడిచాడు అవధాన్లు.

నెల్లూరు చేరేసరికి పదిన్నర దాటింది ఉదయం. గోపాలరావు భోజనంచేసి బ్యాంకికి వెళ్ళి పోయా డప్పటికే. వచ్చిన అత్త మామల్ని చూసిరాజులు చిట్లించింది పెద్ద కోడలు క్రమీల. పర్శ్ల వస్త్రాలతో పట్టి కొట్టుకుపోయి బసిలో వచ్చిన వాళ్ళని చూస్తున్న కొద్దీ అరికాలి మంట నెత్తి కెక్కింది. చూసీ చూడనానే తిన్నగా వంటింట్లోకి వెళ్ళిపోతా " శన్రగోలు దావురించాయి. ఎన్నాళ్ళ దాకా మమ్మల్ని పట్టుకుపీడిస్తా డోతెలియదు" స్వగతంగా అనుకుంటున్నట్టుగా పైకి అత్తమామలకి వినబడేలాగే అంది. ఆమాట అహ్యా, శేషావధాన్లు ఇద్దరూ వినే విన్నారు. ఆమాట సూటిగా గుండెల్లోకి దిగిపోయింది.

"మీ అబ్బాయి భోజనంచేసి ఆఫీసుకు వెళ్ళి పోయారు. మా భోజనాలు కూడా అయ్యే పోయాయి. ఇప్పుడు మీ మడిదిడి అంటే తలస్నానాలు, తడిబీరలు కట్టుకుని నేనువండితేనేగాని. అక్కడ బాత్‌రూంలో తొట్టెలో నీళ్ళున్నాయి. స్నానం చేసి వండుకోండి" అంది ముభావంగా.

వేళకి భోజనాలు లేకపోతే మనుష్యులు ఆగలేరు కనుక అహ్యా గబగబా స్నానం చేసి



వారెను బియ్యం వండి శేషావధాన్లకి పెట్టి తను తినిలేచింది.

"మేము వెళ్ళవస్తాం తల్లీ అలా తిరపతి పోతూ ఒకసారి గోపాలాన్ని చూసి పోదామని వచ్చాము" అంటూ అవధాన్లు" పద అహ్యా! వాడిదోసారి బ్యాంకీలోనే చూసి పోదాములే" !అంటూ తెలి నిలుచ్చాడు.

"రక్షించారు" అనుకున్న ప్రమీల పెద్ద కూతుర్ని లోడిచ్చి పంపింది.

లోపల గోపాలానికి కబురు వెళ్ళింది. అతను పది నిముషాలకి బయటికి వచ్చి "ఏంనాన్నా!ఇంటికివెళ్ళనేలేదా?" అనడిగాడు ఆశ్చర్యంగా.

"ఎందుకు వెళ్ళలేదు. వెళ్ళాము. కాని నీభార్య శన్రగోలు దావురించాయి" అంటూ రుసరుసలాడింది. ఇంక మేము వుండదల్చుకోక తిరుపతి వెళ్ళపోతా నిన్ను చూద్దామని వచ్చాము" అందిఅహ్యా.

గోపాలరావు మనసులోనేబాధ పడ్డాడు. ఈ పట్టున వీళ్ళని యింటికి తీసుకు వెడితే రాత్రికి భార్య అన్నం పెట్టదన్న విషయం అతనికి తెలుసు కనుక వో డజను అరటి పళ్ళు తెప్పించి పాతిక రూపాయలిచ్చి పంపించాడు.

రెండో కొడుకుయింటికి వెళ్లేసరికి అతను లేడు కోడలు కనకదుర్గ "మీరొస్తారని నాకు తెలియదులే, నేను మావుట్టింటికి అర్జంటుగా వెళ్ళాలి. ఆయన క్యాంపులో వున్నారు. రాత్రికి వస్తారు" అంటూ వీధిగది తాళంచేవి మాత్రం ఇచ్చి మిగిలిన వాటికి తాళాలు వేసుకుని వెళ్ళి పోయింది. అహ్యా, అవధాన్లు నిర్ఘాంతబోయారు. ఆఖరుట్లో వంటిళ్లెక్కడుందో కూడా తెలియదు. ఆవీధి గదిలోనే గోపాలరావిచ్చిన

శ్రీమతి జొన్నలగడ్డ లలితాదేవి

డజను అరటి పళ్ళలో ఆరడజను తిని అక్కడే కొంగు పరచుకుని పడు కున్నారు. ఒరాత్రివేళ వచ్చాడు రెండోకొడుకు సీతాపతి.

భార్య పుట్టింటికి వెళ్ళడంలోని ఆంతర్యం తన తల్లి దండ్రులు రావడమే నని గ్రహించి "ఆదివేందే నేను మాత్రం ఏం చేయగలను? మీరు హోటల్ భోజనం చేయలేరయ్యా: ఈ డబ్బు తీసుకుని వెంకటేశ్వర్లు దగ్గరికి వెళ్ళండి" అని చెప్పి పంపిం చేశాడ పదిహేను చేతిలో ఉంచి.

ఇంక చేసేదేంలేక తెల్లవారు జామునే లేచి కొండమీదకి వెళ్ళి పుష్కరిణిలో స్నానంచేసి ధర్మ దర్శనం చేసుకుని క్రిందకి దిగివచ్చి గోవిందరాజుల గుడిమాత్రం చూసి తిన్నగా బయలుదేరి ఏలూరు వచ్చారు మూడో కొడుకు ఇంటికి.

తృతీయుపుత్రుడు ఏలూరులో డి.యస్.పీగా వుంటున్నాడు. అప్పుడే పర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావు, సబిన్‌స్పెక్టర్ వెంగళరావులతో బయటికి వచ్చి కారు సదిరోహిస్తూ బిచ్చగాళ్ళు కంటే హీనంగా వున్న బట్టలతో తల్లిదండ్రి కనిపించే సరికి వళ్ళుమండి—చూడనట్టే కారులో ఎక్కి కూర్చున్నాడు. డ్రైవర్ కారు పనిచ్చాడు.

కోడల్ని చూడ్డామని లోపలికి వచ్చారు. వీళ్ళని చూస్తూనే సరోజ "ఎవరుమీరు" అనడిగింది తీక్షణంగా.

ఇంక ఈవిడ దగ్గర చివరికి పరిచయం కూడా చేసుకోవలసివచ్చింది అని దుగ్ధ పడ్డారిద్దరూ.

"వెంకటేశ్వర్లు తల్లి దండ్రి మేము."

"మరి ఆయన ఇప్పుడే వెళ్ళారు. మిమ్మ చూశారా?"

"చూశాడో లేదో. కారులో వెళ్ళడం మేము చూశాము".

"బాగుంది. కండకి లేని దురద కత్తి పీటకాని. ఆయనే మిమ్మల్ని, మీ రూపాల్ని మీ వాలకాల్ని చూసి చీదరించుకుని వెళ్ళ పోతే నా కేమవసరం లోపలికి రానీయడానికి? రానిచ్చినట్లు తెలిస్తే ముందు నన్ను తిట్టి పోస్తారు. మీరు ఏ సత్రంలో నైనా బస చెయ్యండి" అంటూ అయిదు రూపాయల నోటు స్వాండ్‌బ్యాగ్ లోంచి తీసి అందించింది సరోజ.

"వద్దులే తల్లీ, పిల్లల కేమన్నా కొని పెట్టు. వాడు మమ్మల్ని చూశాడో లేదో, రాగానే వచ్చి వెళ్ళామని చెప్పు" అంటూ భర్తని తీసుకుని లేచింది అహ్యా.

శేషావధాన్ల హృదయంలో చెలరేగుతున్న సముద్ర ఘోష భగవంతుడే అర్థం చేసుకో గలడేమో. తన బిడ్డలంతా సవరత్నాలని పొంగిపోయాడు. కాదు సవ్రగహ్వల్లాంటి వారని ఈ నాటికి కాని అనుభవ పూర్వకంగా తెలిసింది కాదు. ఇలాంటి బట్టల తోనే, ఇల్లుల్లు తిరిగి ముష్టిత్తి, అందర్నీ అంద లాతెల్కొంచాడు. అప్పుడు పని కొచ్చినవి ఇప్పుడు పనికి రాలేదు.

నాలుగో కొడుకు గుమ్మంలోనే విల బెట్టి "ముందు మీరుండాల్సింది అన్నయ్యల దగ్గర కదా. అప్పుడే నా దగ్గరికి వచ్చా రేమిటి? 'నా వంతు వచ్చినప్పుడు భరిస్తాను. అప్పుడురండి. అందాకవాకండి" అంటూ నిర్మొహమాటంగా చెప్పాడు.

దగ్గరలో ఉన్న కూతుర్ని చూద్దామని వెడితే ఆ పూట భోజనం వండి మడిగానే అన్నీ అమర్చి ఎంతో ఆదరించినా అల్లుడు శేషగిరి మాత్రం "ఈ వయసులో కొడుకుల దగ్గర ఉండాలి గాని కూతుళ్ళ నెత్తి కెక్కడం ఎక్కడా చూడలేదు" అని ఎత్తి పొడిచేసరికి "నిజమే బాబు. నా కొడుకులిపాటి ఆదరణ కూడా కనబరచ లేదు. మీరో నయం ఓ పూట భోజనం అయినా పెట్టారు" అంటూ బయటికి వచ్చేశారు.

మరోకూతురింట్లోనూఅల్లుడు"ముష్టి పెట్టి పంపు" అన్నట్లే ప్రవర్తించడంతో పూర్తిగా మనసు విరిగి పోయింది. వెంటనే మరచిపోయిన త్రాగకుండా బయటికి వచ్చేశారు.

"ఉన్న ఇల్లు అమ్మి వాటాలు పెట్టి డబ్బు పంచేదాకా వాళ్ళు పూరుకో లేదు. నువ్వూ పూరుకో లేదు. ఇప్పుడు చూడు. వాళ్ళసలు ఉండమనడం మాటటుంచి భోజనం అన్నా ఒక్క పూట పెట్టి పంప లేదు. చివరికి నిలువనీడకూడా పోయింది." అంటూంటే దోషిలా తల వంచుకుంది అహ్యా.

"అవును. బిడ్డలంతా రత్న మాణిక్యాలు తల్లి దండ్రులంటే ప్రేమాభిమానాలు ఉన్నవారని ఎంతో మురిసిపోయింది. వాళ్ళంతా తమని నెత్తిన పెట్టుకుంటారని గారి మేడలు కట్టింది. చివరికి దుర్మార్గత్వంలో ఒకర్ని మించిన వారింకొకరవుతారని ఏ మాత్రమూ ఊహించలేదు.

కాలువవడ్డున ఒ పాక పదిరూపాయల్లో అద్దెకి తీసుకున్నారు. అలాగే కర్ర చేత బట్టుకుని అవధాన్లుదూరానికి బయలు దేరాడు. ఈ సారి చూపు ఆసని భర్త ఏ కారు క్రింద పడిపోతాడో అని అహ్యా కూడా బయలుదేరింది. తమ ఉనికి ఎవరికీ తెలియనీయకుండా అక్కడే ఉండిపోయారు.

కాలగర్భంలో మరో నాలుగేళ్ళు జరిగి పోయాయి. అవధాని ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది. టి. బి. అయిఉంటుందని కొందరు, కాన్సరయి ఉంటుందని కొందరు అంటూంటే పాడిపోయింది అహ్యా. మద్రాసులో ఉన్న చిన్న కొడుకు ఏ జ్యాస్త్రాన్ని ఆదరించి తండ్రికి సయం చేయించక పోతాడన్న ఆశతో ఎరుగున్న వాళ్ళ నందర్నీ ఆశ్రయించి బస్ డబ్బులు సంపాదించి బయలుదేరారు. దురదృష్ట వశాత్తూ ఆ బస్ నెల్లూరులో చెడిపోతే జ్వరానికి వణుకుతున్న భర్తని ఆరుబయట ఉంచలేక కన్న మమకారంతో గోపాలరావింటికియలుదేరింది అహ్యా. వీధి చివరికి షామియానాలు, ట్యూబ్‌లైట్లు, బ్యాండ్ మేళాలు అన్నీ దర్శన మిస్తే నిర్ఘాంతబోయి "ఏమిటండీ వాళ్ళింట్లో" అనడిగింది అహ్యా.

"ఏకెంటుగారి అమ్మాయి పెళ్ళి రాత్రికి. మీ లాంటి వాళ్ళందరికీ అన్నదానం కూడా చేస్తారట. వెళ్ళి ఆ ముష్టివాళ్ళ కైనులో కూర్చోండి" అని చెప్పారు.

"మీ మనవరాలి పెళ్ళిట" అంది అహ్యా పేలవంగా భర్తతో.

"మంచిదే అహ్యా: మనం ఈ జీర్ణ వస్త్రాలతో లోపలికి వెళ్ళి వాళ్ళ పరువు ప్రతిష్ఠలకి భంగం తీసుకురాకూడదు. అలా ఎదురింటి వారి ఏధరుగు మీద కూర్చుందామలే" అన్నాడు వణుకుతూనే శేషావధాని.

లోపల ఒక బ్యాచ్ లేచింది. పాతేసిన విస్తరాకుల కోసం బిచ్చగాళ్ళు, కుక్కలూ పోటీ పడుతూ తన్నుకుంటూ ఒ పక్క గందరగోళంగా ఉంటే శేష వచ్చిన భర్త కోసం, ఏ బిడ్డయినా కనిపిస్తే పట్టిడన్నం ఆకులో పెట్టించుకుని వచ్చి భర్తకి తినిపించాలన్న ఉబలాటంతో అహ్యా అటొచ్చి గుమ్మం చేరు వచ్చింది. ఆడపిల్లలన్నా కనబడకపోరన్న ఆశతో.

మరో అరగంట అహ్యా నిరీక్షించాక ఆడవాళ్ళ విస్తళ్ళు పారేయాలని వచ్చిన పెద్ద కూతురు కమల అటుగా వచ్చి తల్లిని చూసి "అమ్మా!" అంది నోరు వెగల్చుకుని: "తల్లీ! కమలా! అరవద్దు గాని, మీ నాన్న కళ్ళు తిరిగి పడిపోయేట్టున్నారా బయట వీధరుగు మీద. కాస్తంత అన్నం ఆకులో పెట్టియ్యి. ఆయనకి తినిపించి వస్తాను" అంటూంటే నోట మాటరాక అట్టే నిల్చిపోయి తెప్పరిల్చి గబగబా ఆకులో అన్నం పెట్టి ఇచ్చింది. అదితీసుకుని ఆదరా బాదరా భర్త దగ్గరికి పరుగెత్తింది అహ్యా. కమల కోపావేశాలతో పెద్దన్నగారి దగ్గరికి వెళ్ళింది.

"అన్నయ్యా!" పెద్ద వెర్రెత్తి గర్జనకి ఉలిక్కి పడ్డాడు గోపాలరావు.

"యాభై వేలు ఖర్చు పెట్టి నీ కూతురికి పెళ్ళి చేసుకుని పూరు వారంధరికి పీకలదాకా తిండి పెట్టావు. కాని, ఆపసాదశలో ఉన్నదంతా, నీమూ నెత్తురుతో పాటు వూడ్చి పెట్టిన నీ కన్న తల్లిదండ్రుల్ని మాత్రం కసాయివాడిలా కాలవన్నుకున్నావు. తినడానికి తిండి, కనీసం అడుక్కోవడానికి ఒకికూడా పూర్తిగా నశించి దీనాతి దీనంగా ఎదురింటి అరుగు మీద ముష్టి వాళ్ళతో పడి ఉన్న అమ్మా, నాన్నల్ని చూసి రెండు కళ్ళూ తరింప చేసుకో". కోపంతో బుసలు కొడుతున్న కమలని, ఆమె పలుకులను ఆలకించి అంతా నిర్ఘాంత బోయారు. అన్నయ్య కూలురిపెళ్ళని మిగిలినబిడ్డలంతా అక్కడే ఉన్నారు కనుక అంతా గబగబా పరుగున వచ్చారు చూడటానికి. పక్కనే ఉన్న ఎలక్ట్రిక్ స్తంభం క్రింద పడి ఉన్నాడు శేషావధాన్లు. తల్లి నెత్తి బాదుకుంటూ దీనాతిదీనంగా రోదిస్తోంది. కమల పెట్టి ఇచ్చిన ఆకులోని అన్నం కోసం కుక్కలు కలబడి ఒకటి నొకటి నెట్టుకుంటూ ఆరగిస్తున్నాయి.

"ఆయనకేమండీ! బంగారం లాంటి బిడ్డలు. అసలు సత్యన్నారాయణ వ్రతకథ చెబుతే ఆయనే చెప్పాలి. మనమే వినాలి" అంటూ తన వూరికో వ్రత్యాతి గాంచిన శేషావధాన్లు ఊరుకాని వూళ్ళో అందరూ విన్నా వినకపోలానే రోడ్డు పక్కన కుళ్ళు కాలవ దగ్గర వోనంగా మృత్యు దేవత చల్లని హస్తంలో యిమిడిపోయాడు.

తెలుగు విమర్శ - తీరుతెన్నులు

శ్రీ చరణ్

ఆధునిక యుగంలోని తెలుగు సాహిత్య విమర్శను పరీక్షిస్తున్నప్పుడు పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధ భాగమంచి ప్రారంభించవలసి ఉంటుంది. అంటే, ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకు మూలు సంకల్పాల చరిత్ర ఉందని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. పాశ్చాత్య రాజ్యాధి ప్రభావంతో, ఆత్యాధునిక పద్ధతులలో తెలుగు సాహిత్య విమర్శకు శ్రీకారం చుట్టిన గౌరవంకూడా విస్మరింపరాని కందుకూరి వీరేశలింగం గారిదే. ప్రాచీన సంస్కృత లక్షణ గ్రంథాల అనువాద దశనుంచి ఆధునికాంధ్ర సాహిత్య విమర్శ ప్రక్రియ క్రమంగా కందుకూరి కావ్యమంచే మౌలిక స్వరూపాన్నిగ్రహించసాగింది. ఆధునిక తెలుగు సాహిత్య విమర్శ అంకుర స్థితినుంచి అనేకాంశాలలోనే పటుత్వక్రమ స్థితికి విస్తరించడంలో అధికంగా దోహదపడిన కారణాలు మూడూ మూడు : 1. ఆధునిక ముద్రణయంత్ర సౌకర్యాలు. 2. ఆధునిక దృష్టిలో వెలువడ్డగిన పత్రికలు 3. ఆంగ్లేయ సాహిత్య ప్రభావం, ఈ ప్రభావంలో పుట్టభవుపుంజాల పూసాందిన తెలుగు సాహిత్యం.

పూర్వ రంగం

ఈ సందర్భాన పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధ భాగపు పూర్వరంగాన్ని రేఖామాత్రంగా పరిశీలించడం అవసరం కాబోదు. తెలుగు పత్రికలు ప్రచురించడానికి ప్రథమ ప్రయత్నం క్రీస్తుశకం 1831 వ సంవత్సరంలోనే జరిగింది. మొదటి తెలుగుదినపత్రిక 1833 వ సంవత్సరంలోనే తెలుగు చూసింది. 1838 సంవత్సరంలో 'వృత్తాంతిని' తెలుగు వారపత్రిక, 1842 లో 'పత్రమాల' అరంగేట్రం, 1861 వ సంవత్సరంలో 'దివ్య వాణి', 1852 లో 'హితవాది', అదే సంవత్సరంలో సాహిత్య పత్రిక 'సుజన రంజని', ఆటుతరువాత 1863 లో మరొక సాహిత్య పత్రిక 'క్రీడాభిరామ', 1864 వ సంవత్సరంలో 'ఉత్తర లోధిని' ప్రారంభమై ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకు అంకురార్పణ కావించాయి. ఆరంభదశలో ఆధునిక తెలుగు సాహిత్య విమర్శను అనుక్తికరంగా, క్షుణ్ణంగా, పక్షపాతరహితంగా, పరిపక్వతతో రిద్ధగలిగినమాసపత్రిక 'ఆంధ్ర భాషా సంజీవిని' మహామహోపాధ్యాయ కొక్కొండ వెంకటరత్నం పంతులు సంపాదకత్వాన 1871 వ సంవత్సరంలో, కందుకూరి వీరేశలింగం పంతులు సంపాదకత్వాన 'వివేక వర్ధని' 1874 వ సంవత్సరంలో ప్రారంభమయినవి. ఇదేకాలంలో సాహిత్య విమర్శకు అంకితమయిన మరికొన్ని పత్రికలు పురుషార్థ ప్రదాయిని, స్వధర్మ వర్తకాని, సుధీరంజని, పకం విద్యా వర్ధని, బ్రహ్మానంద రంజని, లోకరంజని, విద్వన్మనోరంజని అదిరలయినవి.

పందొమ్మిదవ శతాబ్దపు ఉత్తరార్ధంలో ఆధునిక, పాశ్చాత్య రీతులలో ప్రారంభమయిన తెలుగు సాహిత్య విమర్శ ఇరువదవ శతాబ్దపు మొదటి అయిదు దశాబ్దాల కాలంలో అంటే పూర్వార్ధంలో విశాలత్వభరంతో సమగ్ర స్వరూపం ధరించింది. ఈ అయిదు దశాబ్దాల కాలంలో ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రారంభమయిన దినపత్రికలు, పక్షపత్రికలు, వార పత్రికలు, మాస పత్రికలు, ప్రత్యేక సంచికలు, ఆదివారం అనుబంధాలు, పారస్పత అనుబంధాలు, ఉగాది సంచికలు అపూర్వమైన రీతులలో తెలుగు సాహిత్య విమర్శలకు అపారమైన అవకాశాన్ని, ఎంతో పరిపుష్టి నీ జమ్మించాయి. ఆనాటి సామాజిక, సాంస్కృతిక పరిస్థితులలో తెలుగు సాహిత్య విమర్శ వికాసానికి వివిధ పత్రికలు కల్గించిన దోహదం, అవి నిర్వహించిన పాత్ర చరిత్రాత్మకమైనవి. భవిష్యత్కాలం తెలుగు వాఙ్మయ అధ్యయనానికి ఆనాటి తెలుగు సాహిత్య విమర్శ, సిద్ధమార్గగా రూపొందాట వేసింది. పందొమ్మిదవ శతాబ్ది ఉత్తర భాగంలో, పందొమ్మిది వందల సంవత్సరంలోపేర్లే ప్రారంభమయిన జన వినోదిని, ప్రబంధ కల్పవల్లి, యాదార్థవాది, నీతిదర్పణము, సజన మనోరంజని, హిందూ జన సంస్కారిణి, అమృత గ్రంథ చింతామణి, చింతామణి, వైజయంతి, రత్నాకరము, సంస్కృతి, మంజుభాషిణి, వాగ్వల్లి, సద్బోధిని, శశిరేఖ, ఆంధ్ర ప్రకాశిక వంటి పత్రికలు, ఇరువదవ శతాబ్ది ఆరంభంలో అవతరించిన కళావతి, కల్పలత, మనోరమ, దేశభూత, ఆంధ్ర భారతి, అభినవ సరస్వతి, ఆంధ్రభాష సంజీవని, తెలుగు, తిరంగ, సారస్వత సర్వస్వము, శారద, శుభ, సుజన, గ్రంథాలయ సర్వస్వము, ప్రబుద్ధాంధ్ర, ఆంధ్ర సర్వస్వము, రెడ్డిరాణి, శక్తి, పతితి, సుభాషిణి, ఉదయత, కల్యాణి, ప్రతిభ, ఉదయిని, కిన్నెర, అభినవ భారతి, పరిశోధన, సాహితి, నీలగిరి, తెలుగు పత్రిక, గోలకొండ, ఆంధ్ర సంస్కృతి, విభూతి, సుజాత, అభ్యుదయ, కృష్ణా పత్రిక, ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక, ఆంధ్ర భారతి, జనవాణి వంటి పత్రికలు తెలుగు సాహిత్య విమర్శవికాస చరిత్రలో విస్మరణీయమైనవి. ఇరువదవ శతాబ్దపు మొదటి అయిదు దశాబ్దాల కాలంలో ఈ పత్రికలు నిర్వహించిన పాత్రలూ, సారస్వతరంగంపట్ల ఇవి అనుసరించిన వైఖరీ పరిశీలించినట్లయితే తెలుగు సాహిత్య విమర్శ ఆధునిక పరిణామాన్ని అవగతం చేసుకోవడం సాధ్యంకాదు.

కొందరు అధ్యయులు

ఆధునికయుగంలో తెలుగు సాహిత్య విమర్శకు శక్తిమంతమైన సాధనంగా ఉపయోగపడిన ప్రధాన ప్రక్రియ 'వ్యాసం'. క్రీస్తుశకం 1850 సంవత్సరం దరిదాపులో జన్మించిన 'వ్యాసం' 1950 వ సంవత్సరానికి టికి నూరేళ్ళు పూర్తిచేసుకొని తెలుగు వాఙ్మయ రంగంలో విశిష్ట స్థానాన్ని, గణనీయమైన విస్తృతిని పొందగలిగింది. సాహిత్య వ్యాస ప్రక్రియకు ఆత్యాధునిక దృక్పథంతో, అత్యంత శ్రద్ధాసక్తులతో పెంచిపోషించిన ఆద్యులలో కందుకూరి, గురజాడ, గిడుగు, పానుగంటి, వేదము, కె విశ్వనాథ, చెళ్ళపిళ్ళ, ముట్నూరి, కట్టమంచి, రాళ్లపల్లి, విశ్వనాథ, వేటూరి, పల్లాపల్లి, పింగళి— కాటూరి, దువ్వూరి, పుర పరం, ఆదిరాజు, చలం, శ్రీ శ్రీ, చింతా, శ్రీపాద, తాపీ, వేటూరి, దేవులపల్లి, వాల్ల, గోరాశాస్త్రి ప్రభృతి ప్రముఖులను ప్రత్యేకంగా పేర్కొనాలి.

విశ్లేషణ, సత్యాన్వేషణ

గడచిన నూరు సంవత్సరాల తెలుగు సాహిత్య విమర్శను సాకల్యంగా పరిశీలించినప్పుడు మనకు వస్తు నైపుణ్యం విశేషంగా కన్పిస్తుంది. క్రమంగా మన సాహిత్య విమర్శల శైలీవిన్యాసం, శిల్పం, రచనా సంవిధానంకూడా అపురూపంగా అభివృద్ధి పొందాయనడానికి ఇరువదవ శతాబ్దాలోని పూర్వ భాగం ప్రత్యక్షర నిదర్శనం. ప్రబోధ స్థాయినుంచి మన సాహిత్య విమర్శ చారిత్రక శోధన పథానికి సత్యాన్వేషణే ప్రధాన ఆశయాలైన వాదోపవాదాల మార్గంలోనికీ, పరిశీలనాత్మకమైన కూలంకష చర్చల వేదికమీదికీ సాహసవంతంగా, సమర్థవంతంగా, విజ్ఞాన ప్రదంగా ప్రయాణించగలిగింది. పరిశీలన, విశ్లేషణ, పరిశోధన, సత్యాన్వేషణ మన సాహిత్య విమర్శలో పుష్కలంగా ఉన్నాయని ఈ శతాబ్దపు మొదటి యాభై సంవత్సరాలవిమర్శనసాహిత్యం స్పష్టం చేస్తున్నది.

జీవిత విశేషాల చర్చలు

మన ప్రాచీన కవులు తమ జీవిత విశేషాలను స్పష్టంగా, నిర్దిష్టంగా తెలియజేసిన సందర్భాలు చాలా తక్కువ. అందువల్ల మన ఆధునిక సాహిత్య విమర్శలలోని చాలాభాగం, గడచిన అరేడు దశాబ్దాల కాలంలో, ప్రాచీన కవుల జీవిత విశేషాలను శోధించి వెలికి తీయడానికి అంకితమయింది. తత్ఫలితంగా తొలివాళ్ల తెలుగు సాహిత్య విమర్శలో ప్రాచీన కావ్య, పురాణ సమీక్షలు, ప్రాచీన కవుల చరిత్రలు అధికం. కవుల చరిత్రలు, తెలుగు వాఙ్మయ చరిత్రలు పరిశోధనాత్మకంగా వెలువడడానికి ఇది దారి తీసింది.

పతాక స్థాయి

వేయి సంవత్సరాల తెలుగు చరిత్రలోని వివిధ సాహిత్యయుగాలు, విభిన్న ధోరణులు సైతం ఈ శతాబ్ది తొలి భాగంలోని సాహిత్య విమర్శకు ప్రముఖంగా పాత్రమయినవి. ఉదాహరణకు శైవ సాహిత్యాన్నీ, దక్షిణాంధ్ర యుగాన్నీ, ప్రబంధ సాహిత్య ధోరణులనూ మనం పేర్కొనవచ్చు. ఈ విషయాలమీద కూడా సాహిత్య విమర్శలు పుంఖానుపుంఖంగానే వెలువడినవి. తెలుగులో భాషా పుట్టు పూర్వోత్తరాలు, భాషాశాస్త్రం, భాషాపరిణామం, ఛందోరీతులు, వ్యాకరణం, లక్షణశాస్త్ర గ్రంథ విమర్శలు వంటిజటిలమైన, సంక్లిష్టమైన విషయాలను కూడా పందొమ్మిదవ శతాబ్దం ఉత్తరార్ధం నుంచే మన సాహిత్య విమర్శకులు ప్రముఖంగా స్వీకరించారు. పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధంనుంచే తెలుగు సాహిత్య విమర్శన రంగంలో ప్రధాన స్థానం వహిస్తున్న మరొక అంశం వ్యావహారిక భాషావివాదం. గ్రామ్య, గ్రాంథిక, వ్యావహారిక భాషా వివాదం గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు, ఆయంతి రామయ్య వంతులు వంటి ఉద్దండుల అమూల్య సమయాన్ని, ఇరువదవ శతాబ్ది తొలి భాగపు సాహిత్య విమర్శలోని ఎన్నో పేజీలను పెద్ద ఎత్తున తన సొంతం చేసుకొన్నది. ఈ వివాదం ఈ శతాబ్దికి ముందే ప్రారంభమయి ఈ శతాబ్ది ప్రథమ దశాబ్దులలో మన సాహిత్య విమర్శలో పతాక స్థాయికి వచ్చి ఇప్పటికీ సజీవంగానే కొనసాగుతున్నది.

మన ఆధునికయుగారంభంలో—ప్రత్యేకించి ఈశతాబ్ది మొదటి భాగంలో—సంస్కృత, ప్రాకృత, పాళీ, పారసీ తదితర భాషల సమాలోచనాన్నికూడ మన సాహిత్య విమర్శకులు విడిచిపెట్టలేదు. బుగ్వేదంలో నీ ఋషుల కవిత్వ తత్త్వాన్ని పరామర్శించిన తెలుగు సాహిత్య విమర్శకులుకూడ ఉన్నారు. ఆంగ్లభాషా సాహిత్య ప్రభావంలో ఆంగ్లేయ విమర్శన పద్ధతిలో తెలుగు సాహిత్యాన్ని అవలోకిస్తూ అరవై సంవత్సరాల క్రిందటే ఆచార్య తణికెళ్ల వీరభద్రుడు వంటి విద్వాంసులు, విమర్శకాగ్రేసరులు 'ఆంధ్ర విషిత వాఙ్మయము' వంటి అంశంమీద, అంతకుముందే పూండ్ల రామకృష్ణయ్య, ఎరగుడిపాటి వేంకటాచలము వంటి పండితులు 'ఆరిందేతా', 'నాటకాదులయందు గ్రామ్య భాషలుపయోగింపదగునా? తగదా?' వంటి వివాదగ్రస్త విషయాలమీద సాహిత్య విమర్శలు వ్రాసినారు. భాషా వివాదాలు, ఛందో వ్యాకరణ చర్చలు, భారత రామాయణ భాగవత పరామర్శలు, ప్రాచీన కావ్యాల సమీక్షలు మొదలయిన వాటి తరువాత క్రమంగా మన సాహిత్య విమర్శ తన దృష్టిని ఈ శతాబ్దపు ప్రథమ దశాబ్దులలో భావ కవిత్వం, కావ్యనిక కవిత్వ ధోరణులు, విప్లవ కవిత్వరీతులు, సాహిత్య ఉద్యమాలు—సంఘాలు తదితరమైన ఆత్యాధునిక పరిణామాలమీదికి మళ్లించసాగింది. ఈ శతాబ్దపు పూర్వార్ధ భాగమంతటలోనూ మన సాహిత్య విమర్శకులు తమ శ్రద్ధాసక్తులను అధికంగా ప్రాచీన, ఆధునిక కావ్యాలమీదనే ప్రసరింపజేశారంటే అ